TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : | సంచిక :101 | గురువారం 28-11-2024 | పేజీలు : 5 | వెల :4/-



# దూసుకొస్తున్న పెంగల్ తుపాన్

## - 29న తీరం దాటే ఛాన్స్

- 29న తమిళనాడులో తీరం దాటే అవకాశం
- తమిళనాడు, పుదుచ్చేరిలకు కేంద్ర హెచ్చరిక

**చెన్నై :** బంగాళాఖాతంలోని వాయుగుండం తుఫాన్‌గా మారుతుంది. దీనికి పెంగల్ గా నామకరణం చేశారు. నేటి సాయంత్రం 5 గంటలకు వాయుగుండం తుఫాన్‌గా మారుతుందని తుఫాన్ హెచ్చరిక కేంద్ర తెలిపింది.. ప్రస్తుతం శ్రీలంక తీరం దగ్గరలో ఉన్న తుఫాన్ ఫెంగల్.. అత్యంత వేగంగా.. భారతదేశం వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాన్ తమిళనాడు రాష్ట్రంలో ఈ నెల 29వ తేదీన తీరం దాటనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే.. తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా .. ఏపీకి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ.

కాగా, తుఫాన్ ఫెంగల్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. నాగపట్నంకు 590 కిలోమీటర్ల దూరంలో.. పుదుచ్చేరికి 700 కిలోమీటర్ల దూరంలో.. చెన్నై సిటీకి 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా ఉన్న ఇది నేటి సాయంత్రానికి తుఫాన్ గా మారుతుంది. చెన్నై సిటీకి ఈ తుఫాన్ 800 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో.. మధ్యలో దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటికి అయితే ఇది తమిళనాడు వైపు వస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.. హై అలర్ట్ జారీ చేశారు.తుఫాన్ ఫెంగల్ ప్రభావంతో నవంబర్ 30వ తేదీ వరకు తమిళనాడులో భారీ వర్షాలు పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా జిల్లాలు అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి వానలు పడనున్నాయి.

రైతులు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. కోతలు ఉంటే వెంటనే పనులు చేసుకోవాలని.. కల్లాల్లోని పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు.నవంబర్ 29వ తేదీ వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని మత్స్యకారులు.. సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. తీరం వెంట 50 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. తుఫాన్ ఫెంగల్ ప్రభావం తెలంగాణపై ఉండదని.. అక్కడక్కడ.. కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచనలు మాత్రమే ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**చెన్నైలో వర్షాలు.. స్కూళ్లు, కాలేజీలకు సెలవు**

'ఫెంగల్' తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. వర్ష ప్రభావాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజలు

మిగతా 2లో

# తుర్కచెరువును తనిఖీ చేసిన హైడ్రా చీఫ్ రంగనాథ్

- నీరు కలుషితమవుతున్నదన్న ఫిర్యాదుతో కదిలిన హైడ్రా
- స్థానికుల నుంచి వివరాల సేకరణ
- ఎర్రకుంట చెరువును పరిశీలించిన రంగనాథ్
- ఇప్పటికే తెలంగాణలో 61శాతం చెరువుల మాయం
- మిగిలినవైనా కాపాడుకుందాం అంటూ హైడ్రా చీఫ్ పిలుపు



**హైదరాబాద్ :** హైదరాబాద్ - గ్రేటర్ పరిధిలోని చెరువుల పరిరక్షణపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టిన క్రమంలో హైదరాబాద్ సిటీలో వీలైనప్పుడల్లా ఆక్రమణలకు గురైన చెరువులను పరిశీలిస్తున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్. దీనిలో భాగంగా ఇవాళ మేడ్చల్ జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తుర్కచెరువును సందర్శించారు. తుర్క చెరువులో ఆక్రమణలతో పాటు కలిషిత నీరు కలుస్తుందన్న ఫిర్యాదుతో

మిగతా 2లో

# అదానిని అరెస్ట్ చేయాల్సిందే

- లోక్ సభలో నదించిన రాహుల్ గాంధీ
- రాజకీయ లబ్ది కోసం విపక్షాల ఆరోపణన్న బిజెపి ఎంపి
- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య



**న్యూఢిల్లీ:** సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని.. అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. చిన్న విషయాలకే వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని.. అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అదానీ జైల్లో ఉండాలని అన్నారు. తనపై వచ్చిన లంచాల ఆరోపణలను అదానీ

మిగతా 2లో



# యాసంగి వచ్చింది రైతు బంధు ఎక్కడ..?

## రేవంత్‌ను నిలదీసిన కెటిఆర్

- రుణం తీరక, కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగం ప్రజాపాలనలో రూ.20 వేల కోట్ల రైతు భరోసాకు మంగళం
- రూ.31వేల రుణమాఫీ అని.. 17 వేల కోట్లతో సరిపెడతారా
- పింఛన్ కోసం పండుటాకులు విలవిలపైసలు కోసం వృద్ధులు ధర్నా
- సీనియర్ సిటిజెన్లపై కనికరం లేని రేవంత్ సర్కార్
- ఎక్స్ వేదికగా కెటిఆర్ నిలదీత

2

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు: భట్టి విక్రమార్క

- మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి
- ప్రతిపక్షాల పసలేని విమర్శలతో ఎలాంటి ప్రయోజనం లేదని వ్యాఖ్య
- మూసీ నిర్వాసితులు వ్యాపారం చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని హామీ



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని

మిగతా 2లో




# మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

- పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని మండిపాటు
- మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్
- స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమన్న హైకోర్టు
- అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపాటు
- వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపైనా ఆగ్రహం

2

# ఇస్రోనా మాజాకా..! మిషన్ శుక్రయాన్‌కు భారత్ సిద్ధం..




2లో

# గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!

- నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్‌గా మార్పు
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలన్న లోకేశ్



2లో

# దూసుకొస్తున్న పెంగల్ తుపాన్

ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. వర్షాల నేపథ్యంలో తిరుచ్చి, నాగపట్నం, తంజావూరు, తిరువరూర్ తదితర ప్రాంతాల్లో నేడు స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. ఈ నెల 29 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఆదేశించారు.
నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 27 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 8.5ళీ, తూర్పు రేఖాంశం 82.3ళీవద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ(శ్రీ లంక )కి తూర్పు ఆగ్నేయంగా 120 కి.మీ, నాగపట్టణానికి ఆగ్నేయంగా 370 కి.మీ., పుదుచ్చేరికి ఆగ్నేయంగా 470 కి.మీ, చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 550 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదిలే అవకాశాలు మరింత ఎక్కువగా వున్నాయి. రాగల 12 గంటల్లో మరింత బలపడి తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత రెండు రోజులలో ఈ తుఫాను,శ్రీలంక తీరం చుట్టూ కదులుతూ, ఉత్తర వాయవ్య దిశగా తమిళనాడు తీరం వైపు ప్రయాణిస్తుంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.
ఈదురు గాలులు,గంటకు-44 -55 కి మీ వేగం,గరిష్టంగా 65 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు ,గంటకు-55 - 65కి మీ వేగం,గరిష్టం గా 75 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాల చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు ,గంటకు-55 - 65కి మీ వేగం,గరిష్టం గా 75 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.
తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు (గంటకు-44 -55 కి మీ వేగం,గరిష్టం గా 65 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.
భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు, గంటకు-55 - 65కి మీ వేగం, గరిష్టంగా 75కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాల చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు ,గంటకు-55 - 65కి మీ వేగం,గరిష్టం గా 75 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

## మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

**హైదరాబాద్:** నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమని పేర్కొన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. అధికారులు నిద్రపోతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో మూడుసార్లు భోజనం కలుషితమైతే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్న న్యాయస్థానం.. ప్రభుత్వం ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకోవడం లేదని మండిపడింది. హైకోర్టు ప్రశ్నలపై స్పందించిన ప్రభుత్వ న్యాయవాది వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆయన స్పందనపైనా న్యాయస్థానం మండిపడింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని ప్రశ్నించింది. ఆదేశాలు ఇస్తే కానీ పనిచేయరా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు : భట్టి విక్రమార్క

బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా మండిపడ్డారు. వారి ప్రభుత్వ హయాంలో కొట్టేసిన భూముల వ్యవహారం బయటకు తీస్తామని భట్టి అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవని, పనిలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ప్రయోజనం ఉండదని చెప్పారు. అభివృద్ధి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇక, హైడ్రా, మూసీ విషయంలో ఆలోచన చేశాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని.. మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు ఇస్తామని ఆయన చెప్పారు. ధరణిని అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం 24 లక్షల ఎకరాలు కాజేసిందని, ఆ భూముల వ్యవహారాన్ని త్వరలోనే బయటకు తీసుకొస్తామని భట్టి తెలిపారు.

## వి.హనుమంతరావు కారును ధ్వంసం చేసిన దుండగులు

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కారును దుండగులు ధ్వంసం చేశారు. హైదరాబాద్ అంబర్ పేటలో ఆయన ఇంటి ముందు ఉన్న కారును మరో వాహనంతో ఢీకొట్టి పరారయ్యారు. ఈ తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సీసీ కెమెరాల్లో దాడి దృశ్యాలు రికార్డయ్యాయి. దాడికి సంబంధించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. ఢీకొట్టిన వాహనం నెంబర్ ప్లేట్ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ... తన వాహనంపై ఇలా దాడి జరగడం ఇది రెండోసారి అని చెప్పారు.
దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. గతంలో కూడా వీహెచ్ వాహనంపై దాడి జరిగింది. 2022 ఏప్రిల్ 14 అర్ధరాత్రి ఒక వ్యక్తి ఆయన కారు అద్దాలను ఇనుపరాడ్ తో పగలగొట్టాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.... నిందితుడిని ఉత్తరప్రదేశ్ లోని బరేలీకి చెందిన వికాస్ సింగ్ గా గుర్తించి అరెస్ట్ చేశారు.

## తుర్కచెరువును తనిఖీ చేసిన హైడ్రా చీఫ్ రంగనాథ్

చెరువును సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు రంగనాథ్. అనంతరం స్థానికుల నుంచి మరిన్ని వివరాలు సేకరించారు.. ఆ తర్వాత బాచుపల్లిలోని ఎర్రకుంట చెరువులో గతంలో అక్రమ నిర్మాణాలు కూల్చేసిన సంఘటన స్థలాన్ని కూడా పరిశీలించారు. ఎర్రకుంట చెరువును పైలెట్ ప్రాజెక్టుగా అభివృద్ధిపై అధికారులతో చర్చించారు.
**61శాతం చెరువులు కనుమరుగు...** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రేటర్ సిటీ పరిధిలోని చెరువులు 61శాతం కనుమరుగయ్యాయని చెప్పారు. మిగిలిన 39శాతం చెరువులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణలో అతివేగంగా పట్టణీకరణ జరుగుతుందన్నారు. ఇప్పటికే తెలంగాణలో 47శాతం పట్టణీకరణ జరిగిందని, 2050 నాటికి 75శాతానికి చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారని చెప్పారు.
ఈ క్రమంలో చెరువులను కాపాడుకోలేకపోతే మరో 15 ఏండ్లకు సిటీలో చెరువులు మిగలవని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా వచ్చాక జనం ఎస్టీఎల్, బఫర్, ప్రభుత్వ భూముల వివరాలు తెలుసుకుని ఆస్తులు కొంటున్నారన్నారు రంగనాథ్.

## అదానిని అరెస్ట్ చేయాల్సిందే

ముమ్మాటికీ ఒప్పుకోరని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ మహేశ్ జెత్మలానీ మాట్లాడుతూ%ో% రాజకీయ లబ్ధి కోసం అదానీ వ్యవహారాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అమెరికా న్యాయస్థానంలో వచ్చిన ఆరోపణలను గుడ్డిగా అనుసరించడం సరికాదని అన్నారు.అమెరికాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత వ్యాపారవేత్త గౌతమ్ అదానీని అరెస్టు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం డిమాండు చేశారు. అదానీని కేంద్రం కాపాడుతోందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న చిన్న కేసులలోనే వేలాదిమంది పౌరులు దేశంలో అరెస్టు అవుతుంటే అదానీ ఎందుకు జైలుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. అవినీతి కేసులో అమెరికా అధికారులు కోర్టులో దాఖలు చేసిన అభియోగాలలో అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్(ఎఫ్‌సిపిఎ)ఉల్లంఘనలకు పాల్పడినట్లు గౌతమ్ అదానీ, ఆయన సోదరుని కుమారుడు సాగర్ అదానీలపై అభియోగాలు లేవని అదానీ గ్రూపు ప్రకటించిన కొన్ని గంటలకే రాహుల్ నుంచి ఈ డిమాండు రావడం గమనార్హం.
గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై సెక్యూరిటీల మోసం జరిగినట్లు మాత్రమే అభియోగాలు దాఖలయ్యాయని, వాటికి శిక్షగా జరిమానాలు ఉంటాయని అదానీ గ్రూపు తెలిపిన విషయాన్ని రాహుల్ వద్ద విలేకరులు ప్రస్తావించగా తమపై నమోదైన ఆరోపణలను అదానీలు ఒప్పుకుంటారని మీరు భావిస్తున్నారా..మీరు ఏ లోకంలో ఉన్నారు అంటూ రాహుల్ ఎదురు ప్రశ్నించారు. కచ్చితంగా వారు ఆరోపణలను ఖండిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. గౌతమ్ అదానీని అరెస్టు చేయడమే ఇప్పుడు జరగాల్సిన కర్తవ్యమని ఆయన అన్నారు. తేలికపాటి ఆరోపణలకే ఇక్కడ వేలాదిమంది అరెస్టు అవుతున్నారని, ఆ బడా వ్యక్తులపై(అదానీలు) వేలాది కోట్ల రూపాయల అవినీతికి సంబంధించి అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయని రాహుల్ చెప్పారు. ఆయన జైలులో ఉండాలి..ఆయనను ప్రభుత్వం కాపాడుతోంది అంటూ రాహుల్ ఆరోపించారు.సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.
కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని... అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. చిన్న విషయాలకే వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని... అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అదానీ జైల్లో ఉండాలని అన్నారు. తనపై వచ్చిన లంచాల ఆరోపణలను అదానీ ముమ్మాటికీ ఒప్పుకోరని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ మహేశ్ జెత్మలానీ మాట్లాడుతూ... రాజకీయ లబ్ధి కోసం అదానీ వ్యవహారాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అమెరికా న్యాయస్థానంలో వచ్చిన ఆరోపణలను గుడ్డిగా అనుసరించడం సరికాదని అన్నారు.

## యాసంగి వచ్చింది రైతు బంధు ఎక్కడ ?

**హైదరాబాద్ :** వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చింది.. రైతు బంధు ఎక్కడా ? అంటూ కేటీఆర్ నిలదీశారు. యాసంగి పోయి - వానాకాలం వచ్చిందని వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చిందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నాడు గల్లా ఎగరేసిన రైతు-నేడు నేలచూపులు చూస్తున్నాడని నాడు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన రైతన్న నేడు ఆత్మన్యూనతతో తండ్లాడుతున్నడని మండిపడ్డారు. రుణం తీరక,కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగమైతుండని.. రైతుభరోసా మీద వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం లేదని ఆగ్రహించారు. రెండు విడతలుగా రూ.20 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి రూ.31 వేల కోట్ల రుణమాఫీ అని ప్రకటించి రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసి తాంబూలాలు ఇచ్చాం తన్నుక చావండి అంటున్నారని నిప్పులు చెరిగారు.
రూ.15 వేల రైతుభరోసా కోసం రైతులు, కౌలురైతులు ఎదురుచూస్తున్నారు.. రూ.12 వేల రైతుభరోసా కోసంరైతుకూలీలు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకు ఇవ్వరా అని అధికారం కోసం బీరాలు పలికింద్రు అంటూ చురకలు అంటించారు.
**పించన్ల కోసం పండుటాకుల ధర్నా..**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో వృద్ధులు పింఛన్ల కోసం రోడ్డెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని వృద్ధులు ధర్నాకు దిగారు. సమయానికి పింఛన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాపై కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఇలా అవుతుందని ఎవరు అనుకోలేదు. తెలంగాణాలో పింఛన్ల కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని, టంచన్‌గా అకౌంట్లో పడే పైసలు ఆగిపోతాయని ఎవరూ అనుకోలేదని అన్నారు. మూసీ సుందరీకరణ కోసం లక్షా యాభై వేల కోట్లు వెదజల్లి... కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని ఎవరనుకున్నారు? అని కేటీఆర్ నిలదీశారు. మందుబిళ్లల కోసం కొడుకులు , కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరనుకున్నారు? అని తెలిపారు. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## అయ్యో బాబోయ్.. స్కూల్ టీచర్లకు ఎంత కష్టమొచ్చిందో..!

బెంగళూరు పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు బాలల హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ ఇటీవలి కాలంలో అధిక మంది విద్యార్థినీ, విద్యార్థినులు తమ వయసుకు మించిన దురుసు ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధ్యాయులను విద్యార్థులు వేధింపులకు గురి చేస్తున్నారు. ఇవి ఇటీవల కాలంలో మరింత ఎక్కువయ్యాయి. స్కూల్ విద్యార్థుల్లో కనీస క్రమశిక్షణా నిబంధనలను అమలు చేయాలని విద్యా మంత్రి మధు బంగారప్పరిని పలువురు కోరారు. దీంతో పాఠశాల స్థాయిలో విద్యార్థుల నియంత్రణకు కనీస నిబంధనలు, ప్రమాణాలు అమలు చేయాలనే డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల సంస్థ కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసి కోరింది. విద్యార్థులు దురుసుగా ప్రవర్తించడం, వేధింపులు, దూషించడం, అసభ్య పదజాలం, ఉపాధ్యాయులపై దాడులు చేయడం వంటి పలు ఫిర్యాదులు విద్యా సంస్థల నుంచి వరుసగా వస్తున్నాయి. కావున విద్యార్థుల దురుసు ప్రవర్తనకు అడ్డుకట్ట వేయాలని వివిధ విద్యాసంస్థలు సీఎం సిద్ధరామయ్యకు లేఖలు రాశాయి.ప్రైవేట్ విద్యాసంస్థలు ఏం చెబుతున్నాయి?ఇటీవల పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు వేదింపులకు గురవుతున్నారు. కొందరు విద్యార్థుల చేతుల్లో ఉపాధ్యాయులు తీవ్ర వేధింపులకు గురవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులను, పాఠశాల సిబ్బందిని అనరాని మాటలతో విద్యార్థులు దుర్భాషలాడుతున్నారు. కావున ప్రైవేటు విద్యాసంస్థలు దీనికి స్వస్తి చెప్పాలని కోరారు. ఈ పరిస్థితులను ఎదుర్కోలేక చాలా వరకు విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, సంరక్షకులు, తల్లిదండ్రులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి విద్యాసంస్థల్లోనూ ఈ విధమైన సమస్యలు ఎదురవుతున్నాయి. పిల్లలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, విద్యావ్యవస్థపై ప్రభావం పడకుండా ఇలాంటి పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించాలని సీఎంకు రాసిన లేఖలో కోరారు.సాధారణంగా బాలల హక్కుల కమిషన్ చిన్న కారణాలకే తీవ్రంగా స్పందిస్తుంది. విద్యా శాఖ తీసుకొచ్చిన కఠినమైన నిబంధనల కారణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు.. విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు స్వేచ్ఛ లేకుండా పోయింది. ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు సలహాలు కూడా



ఇవ్వలేని స్థితికి వచ్చినట్లు పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు. అందుకే పాఠశాలల్లో కనీస క్రమశిక్షణ నిబంధనలు అమలు చేయాలనే ఇప్పుడు వీరంతా డిమాండ్ చేస్తున్నారు.

## మహా కుంభమేళాలో తొలిసారిగా.. రంగంలోకి రోబోలు.. ఇవి ఏం చేస్తాయంటే..



**హైదరాబాద్ :** ఇందుకోసం హైదరాబాద్‌లో శిక్షణ పొందిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని అడిషనల్ డైరెక్టర్ జనరల్ పద్మజా చౌహాన్ వెల్లడించారు. అత్యవసర పరిస్థితులలో సిబ్బంది చేరలేని ప్రదేశాలకు కూడా ఈ రోబోలు వెళ్తాయని చెప్పారు. ప్రతి రోబో 20-25 కిలోల బరువుతో ఉంటుంది.ఇవి మెట్లు కూడా ఎక్కి ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళా వచ్చే ఏడాది 2025 జనవరి 13న ప్రారంభంకానుంది. ఇందుకోసం అన్ని శాఖలు భారీ ఏర్పాట్లతో సన్నద్ధమవుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఈ మొత్తం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసే వరకు అధికార యంత్రాంగం హర్నిశలు అప్రమత్తంగా వ్యవహరిస్తుంది.
మహా కుంభమేళలో ఎటువంటి అవాంఛీత సంఘటనలు, అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది ఫైర్ సేఫ్టీ విభాగం. ప్రత్యేకంగా, కుంభమేళాలో జరిగే అనర్థాలను అడ్డుకోవడానికి రోబోటిక్ ఫైర్ టెండర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని సురక్షితంగా జరిగేలా అగ్నిమాపక శాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం 200 మంది అగ్నిమాపక కమాండోలను కూడా నియమించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం హైదరాబాద్‌లో శిక్షణ పొందిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని అడిషనల్ డైరెక్టర్ జనరల్ పద్మజా చౌహాన్ వెల్లడించారు. అత్యవసర పరిస్థితులలో సిబ్బంది చేరలేని ప్రదేశాలకు రోబోటిక్ ఫైర్ టెండర్లు పంపిస్తామని చెప్పారు. ప్రతి రోబో 20-25 కిలోల బరువుతో ఉంటుంది.ఇవి మెట్లు కూడా ఎక్కి మంటలను అదుపు చేయగలవు. అంతేకాదు, 35 మీటర్ల ఎత్తు నుండి నీటిని చల్లి మంటలను అదుపు చేసేలా ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్‌లు, ఆధునిక కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్టుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ తరహా ప్రత్యేక శిక్షణ పొందిన ఎస్టీఆర్జీ యూనిట్‌ను కూడా స్థాపించామని చెప్పారు.

## గంజాయి అమ్మేవారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్!

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ను 'ఈగిల్' గా మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.సమావేశంలో నారా లోకేశ్ మాట్లాడుతూ గంజాయి, సాగు కట్టడికి టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్లను వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫొటోలను ప్రత్యేక వెబ్ సైట్ లో, పోలీస్ స్టేషన్ లో పొందుపర్చాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.
గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్ చేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.గంజాయి పండించకుండా అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ సమావేశంలో పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, 'ఈగిల్' ఐజీ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోనా మాజాకా..! మిషన్ శుక్రయాన్‌కు భారత్ సిద్ధం..

అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ తొలి అడుగులు వేసే నాటికి అమెరికా, రష్యా లాంటి దేశాలు ఎన్నో అద్భుతాలను సొంతం చేసుకున్నాయి.. ఆలస్యంగా అంతరిక్ష ప్రయోగాలకు శ్రీకారం చుట్టిన భారత్ కు చెందిన ఇస్రో తక్కువ కాలంలోనే ప్రపంచ దేశాలు అబ్బురపోయే అద్భుతాలను సాధించి సత్తా చాటింది.. ఇప్పటికే చంద్రుడిపై వరుస ప్రయోగాలు చేపట్టిన ఇస్రో నాసా లాంటి సంస్థకు కూడా సాధ్యం కానీ విషయాలను ప్రపంచానికి తెలియజేసింది. మాన్ మిషన్ కు సిద్ధమవుతున్న ఇస్రో ఆ తర్వాత శుక్రయాన్ ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్రం ఆమోదం గుర్తు చేసుకున్న ఇస్రో అందుకు తగ్గ ఏర్పాట్లను కూడా మొదలు పెట్టింది.
చంద్రయాన్ సిరీస్‌లో మూడు ప్రయోగాలను పూర్తి చేసుకున్న అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు తొలి మాన్ మిషన్ కోసం ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసుకుంది. చంద్రయన తర్వాత సూర్యుడిపై ప్రయోగం కోసం ఆదిత్యాయాన్ ను ఇప్పటికే ప్రయోగించింది.. అంగారక గ్రహంపై కూడా ప్రయోగం చేపట్టి కీలక విషయాలను ప్రపంచానికి తెలియజేసిన ఈశ్వరులు ఇప్పుడు శుక్ర గ్రహంపై పరిశోధనల కోసం శ్రీకారం చుట్టింది.
శుక్రుడిపై ప్రయోగం కోసం శుక్ర మిషన్ ప్రాజెక్టు విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా అందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇటీవలే పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ఇస్రో చేపట్టనున్న శుక్రయాన్ ప్రయోగం కోసం అవసరమైన బడ్జెట్‌ను ఆమోదించినట్లు తెలిపింది. బడ్జెట్ తో పాటు మిగిలిన అన్ని అనుమతులకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ రావడంతో ప్రయోగానికి లైన్ క్లియర్ అయింది. ఇస్రో డైరెక్టర్ నీలేష్ దేశాయ్ ఇస్రో చేపట్టనున్న శుక్రయాన్ ప్రయోగానికి సంబంధించిన వివరాలను ప్రకటించారు.
2028లో ప్రయోగం జరగనున్నట్లు తెలిపారు. చంద్రుడిపై ప్రయోగాల కోసం సిరీస్ ప్రయోగాలు జరిగినట్టే సెక్యూరిటీ పై ప్రయోగాల కోసం కూడా దశలవారిగా ప్రయోగాలు చేపట్టే దిశగా ఇస్రో ముందుకు వెళుతోంది. 2028లో శుక్రయాన్ మిషన్ చేపట్టనున్న ఇస్రో ఆ తర్వాత కూడా వరుస ప్రయోగాలు చేపట్టే అవకాశం ఉంది.
**శుక్రయాన్ అంటే..**
శుక్రయాన్ అనేది సంస్కృత పదం నుంచి ప్రేరణతో నామకరణం చేసినట్లు ఇస్రో తెలిపింది. శుక్ర అనే పదం శుక్ర గ్రహానికి సంబంధించింది. కాగా యాన అంటే సంస్కృతంలో క్రాఫ్ట్ లేదా వాహకనౌక అని అర్థం వస్తుంది. అందుకనే శుక్ర యాన్ అనే నామకరణం చేశారు. సెక్యూరిటీపై ప్రయోగం కోసం ఇస్రో చేపట్టనున్న తొలి ప్రయోగం ఇది.
శుక్ర గ్రహం ఉపరితలం పై ఉండే వాతావరణంలో దట్టమైన కార్బన్ డయాక్సైడ్, అగ్నిపర్వతాల్లో నిత్యం ఉండే రసాయనక చర్యలు ఇక్కడ అధికంగా ఉంటాయి.. భూమిని పోలిన ఉపగ్రహంగా చెప్పబడే శుక్రుడు పై ఉపరితల అన్వేషణ అక్కడి లక్షణాలను గుర్తించడం అలాగే భౌగోళిక ప్రక్రియలను పరిశీలించడం కోసం ఇస్రో ఈ ప్రయోగం చేపడుతోంది.
శుక్రుడి ఉపరితలంపై ఉన్న వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రత్యేకమైన పరికరాన్ని ఇస్రో తయారు చేస్తుంది. అధునాతన పరికరాలను ఒక ద్వారా ఇస్రో అక్కడికి పంపి శుక్రుడు పై ఉన్న వాతావరణ పరిస్థితులను తెలుసుకునేందుకు సన్నాహాలు మొదలు పెట్టనుంది. శుక్రుడిపై ప్రయోగం కోసం ఇస్రో అంతర్జాతీయ సహకారం కూడా తీసుకోనుంది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తోపాటు గ్లోబల్ స్పేస్ ఏజెన్సీల భాగస్వామ్యంతో మిషన్ డెవలప్మెంట్ చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రయోగం పూర్తయితే భారత దేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇది ఒక మైలు రాయిగా నిలవడం ఖాయం.

## దిలావర్ పూర్ కొనసాగుతున్న ఆందోళనలు

### భారీగా మొహరించిన పోలీసులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**ఇథనాల్ ఫ్యాక్టరీ ఎత్తివేయాలని గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఆందోళన రోజు రోజుకు ఉధృతమవు తుంది. దిలావర్ పూర్ బన్సపల్లి గ్రామస్తుల నిరసనలు తారస్థాయికి చేరాయి. గతరాత్రి రైతులు, గ్రామస్తులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో బుధవారం ఉదయం నుండి దిలావర్ పూర్ మండల కేంద్రంలోని రైతులను పోలీసులు తరమడంతో ఆందోళనలు తీవ్రస్థాయికి చేరాయి.ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న పరిస్థితులు మండల కేంద్రంలో నెలకొన్నాయి. కొందరు రైతులు, ప్రజలు చేతిలో క్రిమిసంహారక మందుల డబ్బాలు చేతిలో పట్టుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు. ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో నిలిపివేసేంత వరకు ఆందోళనలు కొనసాగి స్తామని గ్రామస్తులు నినాదాలు చేస్తున్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల నేతృత్వంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిఖంగా తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**మెట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 27 :**మెట్‌పల్లి, కోరుట్ల పట్టణలలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ బుధవారం ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులను సందర్శించి మెడికల్ లో రోగులకు ఇచ్చేటువంటి మాత్రలు అందుబా టులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. మాత్రలు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కాకుండా ఉండాలని సూచించారు. అనంతరం రోగుల దగ్గరికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలను, ట్రీట్మెంట్ ఎలా చేస్తున్నారాని తెలుసుకు న్నారు. వంటశాలను సందర్శించి ఎలాంటి ఆహారం అందిస్తున్నారని ఏప్పటికప్పుడు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.రిజిస్టర్ ను పరిశీలించారు ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కోరుట్ల పట్టణంలోని డయాలసిస్ సెంటర్ ని పరిశీలించారు. మెట్‌పల్లిలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి ఆసుపత్రి భవనన్నీ పరిశీలించరు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆ విషయాన్ని చర్చించినప్పటికి ఎలాంటి స్పందన లేదని విచారం వ్యక్తం చేశారు.

## దొంగ మల్లన్న జాతర సందర్శించిన సిఐ రామ్ నరసింహా రెడ్డి



**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 27 :**వచ్చే నెల మొదటి వారంలో జరగనున్న జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్న పేటలోని దొంగ మల్లన్న జాతర సందర్భంగా మల్లన్న పేట గుడిని సందర్శించి భద్రత ఏర్పాట్లను పార్కింగ్ స్థలాలను గుర్తించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి ఎటువంటి దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ధర్మపురి సీఐ ఎ.నర సింహారెడ్డి గొల్లపెల్లి ఎస్సై సతీష్ బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మరియు గొల్లపెల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ కమిటీ ట్రస్టీ శాంతయ్య గ్రామ పెద్దలు కలిసి బుధవారం గుడినీ దర్శించి ఏర్పాటులను పర్యవేక్షించారు.

## ప్రార్ధన మందిరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి




**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 27 :**ఎస్ఐ సిహెచ్ సతీష్ గొల్లపెల్లి మండలంలోని ప్రార్థన మందిరాలలోసందర్శించి ఎటువంటి దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అట్టి ప్రార్థన మందిరాల అధ్యక్షులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి. ప్రార్థన స్థలాలలోని పరిసరా లలో ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని తెలియజేస్తూ, ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని అట్టి సమావేశంలో ఎస్సై సతీష్ హెచ్చరిచారు.ఈ సమావేశంలో అన్ని సంఘుల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 27 :**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తూడి రాజయ్య (50)అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం పశువులను మేపడానికి వెళ్ళగా,అసమయంలో చేపలు పట్టడానికి తమ గ్రామ చెరువులోకి తెప్ప పై వెళ్లి చేపలు పడుతుండగా,నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు అందులో పడిపోయి మృతి చెందాడు. రాజయ్య మృతదేహం బుధవారం తమ గ్రామ కెనాల్ లో కనిపించిందని అతని భార్య తూడి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసెంబర్ 9 లోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోండి

### -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో సమావేశం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేది వరకు ఎన్నికల కమిషన్ గడువు పెంచిందన్నారు. పట్ట బద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో 13 రోజుల గడువు మాత్రమేఉందన్నారు, పట్టబద్రులు, ఓటు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పట్ట బద్రుల ను కోరారు, అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు అందజేస్తే ఆన్ లైన్లో నమోదు చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని ముసిపట్ల లక్ష్మినారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలనికోరారు.కరీంనగర్,నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో అతి స్వల్పంగా ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కువినియోగించు కుంటారని అన్నారు. గతంలో నిరుద్యోగుల గురించి ఏ నాయకుడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికయ్యే ఎమ్మెల్సీలు నిరుద్యోగులకు అండగా నిలిచి ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయా లని అన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోని పట్టభ ద్రులు 12 లక్షల మంది పైచిలుకు ఉన్నారని దయచేసి వారంతా ముందుకువచ్చి తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. కేవలం ఇప్పటివరకు 4 లక్షల మంది పట్టబద్రులు మాత్రమే నమోదు చేసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ,మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ అనుమతులపై ప్రభుత్వం పునఃపరిశీలన

- ఇప్పటికే అక్కడ పనులు నిలిపివేయించిన కలెక్టర్
- ఆందోళన చేస్తున్న దిలావర్ పూర్ ప్రజలతో చర్చలు
- గత ప్రభుత్వ ఇచ్చిన అనుమతులపై రేవంత్ సర్కార్ పరిశీలన



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమ అనుమతులను పునఃపరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిం ది.ఇక్కడ ఈ పరిశ్రమ వద్దంటూ గత కొన్ని రోజులుగా నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు.దీంతో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులు పునఃసమీక్షిం చాలని నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఇబ్బందులు తలె త్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ ను ప్రభుత్వం ఆదేశించింది. అవసరమైతే ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని ఆలోచనలో కూడా రేవంత్ సర్కార్ ఉన్నట్లు సమాచారం.కలెక్టర్ కీలక ఆదేశాలు%ొ%ఆందోళన చేస్తున్న దిలావర్‌పూర్ గ్రామస్థులతో కలెక్టర్ అభినవ్ నేడు చర్చలు జరిపారు. నిన్నటి ఘటనపై కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు వెల్లడించారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్థులకు కలెక్టర్ తెలిపారు. ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయా ల్సిందిగా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని గ్రామస్థులకు కలెక్టర్ వివరించారు. దీంతో గ్రామస్థులు ఆందోళనను విరమించే దిశగా సాగుతున్నారు.. ఈ పరిశ్రమ పరిధిలోకి గ్రామస్థులతో ఆందోళన కారులు చర్చలు జరుపుతు న్నారు. కలెక్టర్ ఇచ్చిన హామీని వారికి వివరించారు. దీంతో ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయా నికి వచ్చినట్లు సమాచారం.

## 1962 సంచార పశు వైద్య వాహన సిబ్బంది

- జీతాలు రాక ఇబ్బందుల్లో 1962 సంచార పశు వైద్య వాహన సిబ్బంది
- వేతనాలు విడుదల చేయాలి



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యలు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహి స్తున్న వైద్యులు ,సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేం దుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేకబడ్జెట్కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు. పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి సన్మానం చేసిన మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి (మన వెలుగు ) నవంబర్ 27 :**ఏఎస్ఐఏ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవలను గుర్తించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి డాక్టరేట్ పట్టా మరియు భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిసరఫరా స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి సీతక్క జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు వారి బృందాన్ని అభినందించి వారికి సన్మానం చేశారు అంతేకాకుండా జ్వాలా ట్రస్ట్ ఇంకా మరెన్నో సేవాకార్యక్రమాలు చేయాలని దానికి సంబంధించి మా సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ డాక్టరేట్ తీసుకోవడం ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని సీతక్క చేతుల మీదుగా సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందని జ్వాలా ట్రస్ట్ కి సహకరించిన వారందరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తు ఈ డాక్టరేట్ ఈ అవార్డ్ మాకు ఇంకా బాధ్యత పెంచింది అని మమ్మల్ని ఎంతగానో ఆదరించి మాపై నమ్మకం తో సహాయం చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చి ముందుకు నడిపించిన అందరికీ మరియు ముఖ్యంగా పాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారికి అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అన్ని పార్టీల నాయకులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు మీ అందరిని ఎప్పటికి మర్చిపోమని ఇక ముందు కూడా మాకు ఎల్లవేళలా తోడు ఉండాలని ఒక కుటుంబంలా కలిసిమెలిసి మాతో ఇలాగే ప్రయాణం చేయాలని ఆపదలో ఉన్నవారికి మన జ్వాలా ట్రస్ట్ తరు పున ఎంతోమంది కి సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా మండల నాయకులు అంబేద్కర్ సంగం నాయకులు మండల పెద్దలు జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు యువత,విద్యార్థి లోకం ఆలోచించాలి



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) నవంబర్ 27 :**భగత్ సింగ్ మేనల్లుడు నేడు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాంధీనగర్,జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్గ్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాల లు వేసి షాపూర్ నగర్ విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవరని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాదానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసరని అన్నారు. తన చుట్టు ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత, కుల,లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడు తున్నాయని అలాంటి విభజన ఉండొద్దు అంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావా లని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముఖ్యంగా యువత,మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాల ని,శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడని అన్నారు.అంతే కాకుండా ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రికృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చని అన్నారు. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని,చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే అయినా ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా,చైతన్యం అందిస్తునె ఉన్నారని కావున భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడేప్రజాస్వామ్యంను బతికించు కోగల్గుతామని అన్నారు.కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని, దౌర్జన్యాలను వ్యతిరేకించాడని, నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని అన్నారు. ఈ సంద ర్భంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలకగా, జగతగిరిగుట్ట, భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు,విన్ పాలస్ ఫంక్షన్ హాల్లో నేతాజీ విద్యార్థులు స్వాగతం పలికారు. సంఘమిత్ర , పటేల్,ఫ్రీడమ్,నాగార్జున,సాధన,బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలా పై డాన్స్ చెయ్యగా,పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ప్రజానాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,భాస్కర్ బృందం,వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజని నింపారు.ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి నేత్రుత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు వరప్రసాద్,రాష్ట్ర నాయకులు ఏసు రత్నం,మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి, మండల కార్యదర్శులు శ్రీనివాస్,కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి,డాక్టర్ రోష్ని,డాక్టర్ సోము మర్ల, డాక్టర్ జతిన్,రచయిత దీవికుమార్, సహాయ కార్యదర్శి దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు సధనంద్,రాములు, సీ. వెంకటేష్, సహాదేవ్ రెడ్డి,కే.వెంకటేష్,నర్సింహ రెడ్డి, రాంరెడ్డి,బాలరాజ్,రమేష్,,దావీద్, వాసు, సామెల్, రవి,నాగప్ప, సాయిలు,ఇమమ్ బాలాజీ, కనకయ్యలు పాల్గొన్నరు.కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్ వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 27 :**మండల కేంద్రమైన బాసరలోని ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యార్థు లకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లా విద్యాధికారి ఆదేశానికి అనుగుణంగా మండలంలోని ప్రభుత్వ- ప్రైవేటు-సంక్షేమ -రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి జి. మైసాజీ తెలిపారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. మండల స్థాయిలో మొదటి- రెండవ -మూడవ స్థానంలో అన్ని మాధ్యమాలను కలిపి జిల్లా స్థాయి పోటీలకు అర్హులన్నారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వచ్చే నెల మూడవ తేదీన రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు.

# విజ్ఞాన కేంద్ర ప్రారంభోత్సవ సభను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న




**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిన్స్ అండ్ వర్కర్స్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ బహిరంగ సభ పోస్టర్స్ విడుదల చేసారు ఈ సందర్భంగా నవంబర్ 28న సిఐటియు జిల్లా కార్యాలయం భాషెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు కార్మికులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న అన్నారు.నవంబర్ 28వ తేదీన బాసెట్టి మాధవ రావు విజ్ఞాన కేంద్రం సిఐటియు జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు బృందా కారత్ మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబా బు, సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, హాజరవుతున్నారు. కార్మిక పోరాటాల సారథి ఐక్య ఉద్యమాలవారధి కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యాలయం ప్రారంభమనేది జిల్లా కార్మిక వర్గానికి పండుగలాంటిది. సిఐటియు జిల్లా కార్యాలయం ప్రభుత్వాల కార్మిక ప్రజా కర్షక వ్యతిరేక విధానాల పైన పోరాడే వారికి కేంద్రంగా పనిచేస్తుంది. భవిష్యత్తు జిల్లా కార్మిక వర్గ ఉద్యమాలకు వేదికగా నిలబడుతుందని అన్నారు. ప్రారంభోత్సవ సభకు కార్మికులు ప్రజలు కర్షకులు ఆదివాసీలు కార్మిక ఉద్యమ శ్రేయోభిలాషులు వేలాది సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కత్తి మల్లమ్మ ఇంద్రవెల్లి మండల నాయకులలు మీరాబాయి, లక్ష్మికాంత్,సంజీవ్,రాందాస్,దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయి



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత భవిష్యత్తును పొందాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో జరుగు తున్న క్రికెట్ పోటీల్లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని అభినందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి పై అభిమానంతో ముద్రించిన టీషర్టులను ఆవిష్కరించి వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం గాంధీ టీమ్ క్రికెట్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తూ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పేం దుకు కృషి చేస్తోందని అన్నారు. క్రికెట్ పై మక్కువతో ఎంతో మంది జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సైతం ప్రతిభ కనబ ర్చడం జరిగిందన్నారు.క్రీడల్లో గెలుపో టములు సహజమని, ఓడిపోయినవారు మరింత శ్రమిం చి విజయం సాధించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో టీమ్ సభ్యులు అఫన్ అహ్మద్, మహమ్మద్, అంకుష్, అరవింద్, కన్నయ్య, షేక్ మొహమ్మద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు





**- వారంలో రెండుసార్లు హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడి స్కూల్స్ సందర్శించి పిల్లలతో భోజనం చేయాలి**

**- వండడానికి ముందు ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**- గూగుల్ మీట్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :**ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.బుధవారం గూగుల్ మీట్ ద్వార సంబంధిత అధికారులు ఆర్డీవో సీఈఓ డిఆర్డిఓ,, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఒ, ఎంఈఓ, తదితరులతో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తో కలిసి జిల్లా పాలనాధికారి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, పోషణ్ చర్చ, సిఎం కప్, ప్రజాపాలన విజయోత్సవాలు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ... హాస్టల్స్, స్కూల్స్ లలో భోజనం వండడా నికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థా లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.నేరడిగొండ కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నారా అని రజిత ను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత రిజిస్టర్ల ను పరిశీలించి నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లైతే ప్రత్యేక అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కడైనా సౌకర్యాల లేమి ఉన్నట్లయితే ప్రతిపాదనలు సమర్పించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు.అంతకు ముందు విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఎలా ఉంది, ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా, భోజనం ఎలా వుంది, అని విద్యార్థులను అడిగగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**- బాసర అమ్మవారి దర్శనానికి రండని ప్రధానమంత్రి మోదిని కోరిన ఎమ్మెల్యే**



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 27 :**ముధోల్ నియోజకవర్గఅభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. బుధవారం తెలంగాణ బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఢిల్లీ బయలుదేరి వేళ్ళి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ముధోల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, బిజెపి ఎమ్మెల్యే లు ఉన్నచోట కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తుందని, కేంద్ర నిధులు ఇచ్చి తమ నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన చదువుల తల్లి బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి రావాలని మోడీని ఎమ్మెల్యే ఆహ్వానించారు. సి ఎస్ ఆర్ నిధులు, అంతర్ రాష్ట్ర రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వడం తో పాటు ఉపాధి హామీ పథకంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. సంబంధిత శాఖ మంత్రులకు తెలియజేసి ప్రత్యేక నిధులు కేటాయించేటట్లు చూస్తానని అన్నట్లు ఎమ్మెల్యే పటేల్ పేర్కొన్నారు. అదేవి ధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రధానికి వివ రించినట్లు చెప్పారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే పటేల్ విన్నవించారు.

# నాయకుడు పెత్తనంపై గరం గరం..?



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 27 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఓ నాయకుకుడి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బీజేపీ పార్టీ నుండి గెలుపొందారు. అయితే ఈ పార్టీకి చెందిన మండల నాయకుడు ఒక్కరు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వద్ద పెత్తనం చేయడంపై విమర్శలు రావటం చర్చనీయాంశం గామారింది. శాంతిభద్రతల కాపాడే కార్యాలయంలో ఆ నాయకుడి హవా కొనసాగుతుందని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.దీంతో సంబంధిత అధికారులకు తలనొప్పిగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పలు సంఘటనలు మన వెలుగు దృష్టికి వచ్చాయి. ఆ నాయకుడి వ్యవహారం పై పలు ఆరోపణలు వస్తున్నాయి. అయినా సదరు ముధోల్ నియోజకవర్గం పాలకుడు మాత్రం సదరు నాయకుడికి మద్దతు తెలుపుతుడంటం పై పలువురు అంతర్గతంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ నాయకుడు పెత్తనం చేయడంపై పలువురు అధికారుల కూడా బయటకు చెప్పుకోలేక మదనపడుతున్నరన్న వాదనలు లేకపోలేదు. ఈవిషయంలు అన్ని తెలిసిన నియోజకవర్గ పాలకుడు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అయితే నాయకుడి పెత్తనం పై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా మండిపడుతున్నారు. ఏదిఏమైనా ఆ నాయకుడు తీరుపై ఏలాంటి చర్యలకు దారి చూస్తుందే వేచి చూడాలి మరి..!

# గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :** ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండలంలోని లక్ష్మీపూర్ మరియు పీచర, నాగ మాల్యాల్ గ్రామాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా గ్రామంలో రచ్చబండ వద్ద కూర్చొని గ్రామస్తులతో ముచ్చటిస్తూ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామాల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ స్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెల కొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికె గ్రామాల పర్యటనలు చేస్తున్నానని ప్రధానంగా మారుమూ ల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా లేకపోయినా గ్రామానికి గ్రావెల్ రోడ్డు వేసానని ఇప్పుడు ఎమ్మెల్యేగా నాపై బాధ్యత కూడా ఉంద ని కచ్చితంగా గ్రామంలో అడిగిన సీసీ రోడ్లు మరియు ఇత ర సమస్యలను వీలైనంత త్వరగానే పరిష్కరిస్తానని మాటిస్తున్నానన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు 2 రోజుల క్రితమే గ్రామానికి 2 హైమాస్ లైట్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, నెరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సురేందర్, సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఆర్జీ యూకేజీ పురోహిత్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :** బాసర త్రిబుల్ ఐటీ పూర్వ విద్యార్థి సాధనప్ప ఫణికుమార్ తన సర్టిఫికెట్లు ఇప్పించాలని హైకోర్టును ఆశ్రయించారు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో క్యాంపస్ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఈనెల 22న హైకోర్టు ఆశ్రయించాడు సర్టిఫికెట్లు లేక తన ఉద్యోగరీత్యా విదేశాలలో పనిచేసేందుకు వెళ్లలేకపోతున్నాను పిటిషన్ లో పేర్కొన్నాడు గురువారం కోటి పిటిషన్ పై విచారణ జరిపింది. నల్గొండ జిల్లా గట్టుపల్లి మండలం పేరడీ పెల్లి గ్రామానికి చెందిన పని కుమార్ 2017 త్రిబుల్ ఐటీ లో చేరారు 2023 వరకు ఇంజనీరింగ్ పూర్తి చేశాడని సెం టాపర్గా డైరెక్టర్ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు కూడా అందుకున్నాడని పిటిషనర్ తరఫున తెలిపారు 86000 చేసిన ఆ నిధులు ఇంకా క్యాంపస్ కొంచెం లేదని తెలిపారు దీంతో ఒరిజినల్ చేసి హిస్టరీ కాంటాక్ట్ సర్టిఫికెట్ ఇవ్వలేదని వివరించారు ఎంతో మంది విద్యార్థుల పరిస్థితి ఇలాగే ఉందని కోటకు తెలిపారు.

# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ఉండండి



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 27 :**సైబర్ నేరగాళ్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాను ఎస్ఐ డి. రమేష్ అన్నారు. తానూర్ లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై మాట్లాడుతూ యువతీ యువకులు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. ఆన్లైన్లో వాట్సఅప్ ద్వారా ఇంటి వద్దనే ఉంటూ నెలకు పదివేల నుండి 15వేల వరకు సంపాదించవచ్చు అని మాయ మాటలను నమ్మకండి. ఉన్నత చదువులు చదువుకున్నవారు ఉద్యోగులు కూడా వారి అత్యాశ అమాయకత్వంతో సైబర్ నేరగాళ్ల కు బలి అవుతున్నారు. ఎవరికైనా మోసపూరితం ఆన్లైన్లో జరిగితే వెంటనే ఈ కింది 1930 నెంబర్కు కాల్ చేయలన్నారు. ఆన్లైన్లో పెట్టుబడులు పెట్టి మోసపోకండి మోసపూరిత కాల్స్ ను రిసీవ్ చేయకండి ఎవరైనా ఆన్లైన్లో డబ్బులు వస్తాయని ఫోన్ కాల్స్ చేస్తే అత్యాశ చూపి డబ్బు తీసుకోవడం జరుగుతుంది కావున ఇలాంటి మోసపూరిత కాల్స్ వచ్చినట్లయితే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని అన్నారు. ఈ క్రింది నెంబర్ కు కాల్ 87126 59542 చేయాలన్నారు

## జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 27 :** ఇత్తనాలు ఫ్యాక్టరీనిర్మాణానికి వ్యతిరేకంగా రెండు రోజులు పాటు జరిగిన ఆందోళనలో సర్దుమని చాలా కృషి చేసినందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి వెలుగులకు గ్రామస్తులు మన స్వాగతం పలికారు గ్రామస్తులతో చర్చలు జరుపుకున్న అనంతరం బుధవారం సాయంత్రం వరకు వచ్చిన సందర్భంగా గ్రామస్తులు జిల్లా ఎస్పీ షర్మిల జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## సమగ్ర సర్వే కంప్యూటరీకరణను పరిశీలించిన డిఎల్పిఓ



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 27 :**మండల కేంద్రమైన ముధోల్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమగ్ర కుటుంబ సర్వే కంప్యూటరీకరణ పనులను డిఎల్పిఓ సుదర్శన్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను కంప్యూటర్లో తప్పులకు తావు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్దేశించిన గడువులోగా సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో శివకుమార్, ముధోల్ ఈవో ప్రసాద్ గౌడ్, తదితరులున్నారు.

# తక్కువ ఖర్చుతో సెలవుల్లో ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ బీచ్‌లు ఇవే!





వేసవి సెలవులొచ్చాయంటే.. కొందరు పల్లెటూర్లకు పయనమవుతున్నారు. ఇంకొందరు టూర్లు ప్లాన్ చేసుకొని హాయిగా ప్రయాణాలు చేస్తున్నారు. వీలైతే ఈ సమ్మర్‌లో ఈ బీచ్‌లకు వెళ్లండి. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసాలు కావాలి. బడ్జెట్ కూడా ఎక్కువ అవుతుంది. భారతదేశంలో ఉన్న బీచ్‌లు చూస్తే చాలు ప్రపంచంలో ఉన్న భిన్నమైన బీచ్‌లన్నింటినీ చుట్టేసినట్టే. ఈ సమ్మర్ మీకు మెమరబుల్‌గా మిగలాలంటే ఈ బీచ్‌లను కచ్చితంగా చూడాలి. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబర్ దీవుల్లో ఈ బీచ్‌ని నిశ్శబ్దానికి పర్యాయపదంగా చెప్తారు. స్క్యూబా డైవింగ్, ట్రెక్కింగ్, వాటర్‌గేమ్స్, వంటి ఎన్నో సాహస క్రీడలను ఇక్కడ ప్రయత్నించవచ్చు. ఇటు వెళ్తే ఒకటి రెండు రోజులు కాదు. వారం రోజుల పాటు తిరిగినా పూర్తవ్వని చూడదగ్గ ప్రదేశాలున్నాయి. సముద్రపు ఏనుగుల మీద స్వారీ అయితే చెప్పనక్కర్లేదు.

**మరారి బీచ్ :**
కేరళలో ఉన్న ప్రతీ బీచ్ అందమైందే. అలప్పిలో ఉన్న మరారి బీచ్ పట్టణానికి నాలుగు వైపులా విస్తరించి ఉంటుంది. నగరానికి దగ్గరగా ఉండడం వల్ల విదేశీయుల తాకిడి ఎక్కువ ఉంటుంది. ఒక్కసారి ఈ బీచ్‌కి వెళ్తే మైమరిచి.. ఈ ప్రపంచం నుంచి వేరే ప్రపంచానికి వెళ్తారు. ఖరీదైన రిసార్టులు ఇక్కడ ఉంటాయి. అవి స్వర్గాన్ని తలపిస్తాయి.

**మహాబలిపురం బీచ్ :**
మన దేశంలో ఉన్న అత్యంత పరిశుభ్రమైన బీచ్‌లలో ఇది ఒకటి. నిత్యం ఆకట్టుకునే పర్యాటకులు, రకరకాల వంటకాలు, కలర్‌ఫుల్ కార్యక్రమాలు బాగుంటాయి. సాయంత్రం అలల మీద సర్ఫింగ్ చేస్తుంటే చూడాలి గానీ అక్కడినుంచి రావాలనిపించదు. ఇవన్నీ ఇలా ఉంటే.. పాండవుల రథాల వంటి ఏడవ శతాబ్దానికి చెందిన ఎన్నో చారిత్రక ఆధారాలు ఇక్కడ ఉన్నాయి.

**ఒరిస్సా బీచ్ :**
గోపాల్‌పూర్ బీచ్.. ఇది ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. గిరిజనులుండే ఈ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉంటుంది. చుట్టూ హిందూ దేవాలయాలు, పురాతన కట్టడాలున్న ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఇక్కడ పోర్టులోని లైట్‌హౌజ్ అన్నింటికన్నా ప్రత్యేకం.

**ఆర్కే బీచ్ :**
విశాఖపట్టణంలోని ఆర్కే బీచ్ గురించి తెలుగు ప్రజలకు చెప్పనక్కర్లేదు. మనకు దగ్గరలో ఉన్న అతిపెద్ద బీచ్ ఇదే. ఈ బీచ్ చుట్టూ మ్యూజియంలు, గార్డెన్స్, గేమింగ్ జోన్‌లు ఇలా ఎన్నో సదుపాయాలున్నాయి. విశాఖపట్టణానికి వెళ్తే ఆర్కే బీచ్‌తో పాటు కైలాసగిరి, అరకు, బొర్రాగుహలు ఇలా చాలా పర్యాటక ప్రాంతాలను చుట్టేసి రావొచ్చు.

**గోవా బీచ్ :**
మానసిక ప్రశాంతత కోసం ఈ మధ్య కాలంలో చాలామంది వెళ్తున్న ప్రాంతం గోవా. ఒక్కటా రెండా వందల సంఖ్యలో బీచ్‌లున్న ప్రాంతం గోవా. అక్కడి భిన్న వాతావరణం సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. గేమ్స్, డీజే నైట్స్ కొత్త లోకాల్లోకి తీసుకెళ్తాయి.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!



గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర ముని స్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి. గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి. కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

## వేసవిలో టూర్లు ప్లాన్ చేస్తున్నారా.. ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోండి!



సెలవులొచ్చాయి. ఎండలు దంచి కొడుతున్నాయి. ఎన్ని ఎండలుంటే ఏంటి సమ్మర్ టూర్లు వేయకపోతే మనసు ప్రశాంతంగా ఉండదు కదా!పర్లేదు. వేసవిలో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

-ప్రయాణమే కదా ఎంజాయ్ చేస్తే పర్లేదు. ఎండలే కదా అని నిర్లక్ష్యం చేయకండి. జాగ్రత్త పడకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వడదెబ్బ తగిలి మంచానికెక్కాల్సి వస్తుంది.

-వేసవిలో దాహం ఎక్కువే అవుతుంది.కాకున్నా సరే నీళ్లు ఎంత ఎక్కువ తాగితే అంతమంచిది. ఇది చాలా ముఖ్యం. నీళ్లు ప్రయాణపు అలసట నుంచి దూరం చేయడమే కాకుండా శరీరాన్ని వాతావరణపు మార్పులు తట్టుకునేలా చేయగలవు.

-ప్రయాణమంటేనే చిరుతిండ్లు అంటారు చాలామంది. అది సహజం కూడా. కానీ ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. అసలే ఎండాకాలం ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను, కాయలను తీసుకోవాలి. ముఖ్యంగా పుచ్చకాయ, కీరదోస వంటివాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంతలాభం.

-ఎండలకు చర్మం మండిపోతుంది. దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రయాణాలేంటో కానీ చర్మం పాడైపోయి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎండలో వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్, లోషన్ వంటివి రుద్దుకోవడం మరిచిపోవద్దు. అవి మీ చర్మాన్ని కాపాడుతాయి.

-సెలవులు ఉన్నప్పుడు బాగా నిద్రపోవాలనుకుంటాం. కానీ తిరిగి అలిసిపోతాం. కొత్త ప్రదేశాల్లో నిద్రకూడా పట్టదు. కానీ నిద్ర అవసరం. చాలాముఖ్యం కూడా. బాగా నిద్రపోయి శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వండి. సుదూర ప్రయాణాలను సురక్షితంగా చేసి ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేయండి

## ఎండలకు దూరంగా వెళ్లాలనుకుంటున్నారా.. అయితే ఈ పర్యాటక ప్రదేశాలు మీ కోసమే!



మన దేశంలో ప్రజలు ఫ్యాన్ల గాలికి సరిపడక, కూలర్లు, ఏసీలు అంటూ వెతుక్కుంటున్నారు. చల్ల గాలికోసం వెతుకుతున్నారు. ఇంత హాట్ సమ్మర్‌లో కూడా అక్కడమాత్రం జీన్స్, స్వెటర్స్, షూస్ తప్పని సరిగా వేసుకోవాలి. లేకపోతే చలికి గజగజ వణికిపోవాల్సి వస్తుంది. ఆ ప్రదేశాలేంటి.. వాటి ప్రత్యేకతలేంటో చదివేయండి. ఎండలు మండిపోతున్నాయి. ముఖాలు మాడిపోతున్నాయి. వేడిని తట్టుకోలేక ఊటీ, కొడైకెనాల్‌లాంటి హిల్ స్టేషన్ల బాటపడుతున్నారు భారతీయులు. ఎండల విషయం పక్కన పెడితే ఇరవై నాలుగు గంటలు మంచు కురిసే దేశాల్లో పరిస్థితి ఎలా ఉంటుంది. ఇవి ప్రపంచంలోనే అత్యంత చల్లని నగరాలు.. ఈ మండుటెండల్లో వెళ్లి వేసవిని కాస్త చల్లగా మార్చుకోండి. ఈ హాట్ సమ్మర్.. కూల్ ప్రదేశాల గురించి చదివి.. వీలైనప్పుడు ఓ ట్రిప్పేసి రండి..

**అస్తానా, కజకిస్థాన్...** అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.

**వెర్కోయాన్స్, రష్యా...** ఒమైకాన్ పక్కనే ఉన్న వెర్కోయాన్స్ కూడా అతి చల్లని నగరాల్లో ఒకటి. చలికాలంలో రాకపోకలన్నీ స్తంభించిపోతాయి. యానా నది మీద ప్రయాణ రాకపోకలు జరుగవు. కేవలం హెలిక్యాప్టర్ల ప్రయాణమే సాధ్యమవుతుంది. అదొక్కటే ఏకైక మార్గం. ఇక్కడి జీవితాలు చాలా భిన్నంగా ఉంటాయి. గుడారాలు వెచ్చగా ఉండడం కోసం 24 గంటలు మంటలు పెట్టుకొని జీవిస్తారు. ఇక్కడి జనాభా కూడా చాలా తక్కువ. కేవలం 1300 మంది నివసిస్తారిక్కడ. వేట ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి.

**స్నాగ్, కెనడా...** ఇదొక చిన్న గ్రామం. కెనడాలోని యుకున్లోని అలస్కా హైవే వద్ద ఉన్నది. ఇక్కడి ప్రజలు చలికాలంలో అసలు బయట కనిపించరు.కారణం చలికి తట్టుకోలేకపోవడం. వృత్తులకు, వ్యాపారాలకు సెలవులు ప్రకటించి ఇండ్లలో ఉండిపోతారు.ఉలాన్బాతర్, మంగోలియా 13 లక్షల మంది నివాసముండే పెద్ద నగరం. మంగోలియా రాజధాని కూడా ఇదే. గుడారాల ముందు బొగ్గులతో నిప్పులను తయారు చేసుకొని వెచ్చదనంతో ఉంటారు. చలికాలంలో ఇక్కడి ప్రజలు ఇండ్లలోనే ఉంటారు. ఇక్కడి ప్రజలను వేరే దేశాలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నది అక్కడి ప్రభుత్వం.

**ఒమైకాన్, రష్యా...** ఆర్కిటిక్ సర్కిల్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో 500 మంది జనాలు మాత్రమే నివసిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతి చల్లని ప్రదేశం. ఇక్కడ జనవరి ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. 1933లో అత్యల్పంగా ఉష్ణోగ్రత మైనస్67.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇక్కడ వ్యవసాయం చేయడం సాధ్యం అవదు. వెచ్చగా ఉండడానికి ఎక్కువ చేపలను ఆహారంగా తీసుకుంటారు.